# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 06 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



వివరాలు మెయిన్‌లో...

## వైన్స్‌షాపుల వద్ద అడ్డగోలు పార్కింగ్



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :**వైన్స్‌షాపుల వద్ద అడ్డగోలు పార్కింగ్‌లతో వాహనదారులు నానా అవస్థలు పడాల్సిన దాపురించింది. బషీరాబాద్ గ్రామపరిధిలోని వైన్స్‌షాపు వద్ద సరైన విధంగా పార్కింగ్ స్థలం లేకపోవటంతో దుకాణానికి వచ్చే వారు అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారు. దీనిని సరి చేయాల్సిన వైన్స్ షాపు దుకాణదారులు పట్టించుకోకపోవటంతో రోడ్లపైకి వాహనాలు పెడుతున్నారు. దీంతో రోడ్ల వెంట వెళ్లే ప్రజలు వాహనదారులు మరిన్ని ఇబ్బందులు పాలు కావల్సి వస్తుంది. మద్యం సేవించి వెళ్లే క్రమంలో వాహన దారులకు అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం సమయాల్లో ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందంటున్నారు. ఇదే ప్రాంతంలో ఐటిఐ కాలేజీ పెద్దమ్మ దేవాలయం, సాయిబాబా దేవాలయం ఈ మూడింటి మధ్యలో ఈ వైన్స్‌లు ఉండటంతో ప్రజలు మరింత ఇబ్బందులు ఎ దుర్కొవల్సి వస్తుంది. ఈ వైన్స్ షాపు ముందు నుండి విద్యార్థులు నిత్యం ఐటిఐ కాలేజీకి వెళుతుంటారు. మహిళలు దేవాలయానికి వెళ్లి వచ్చే సమయంలో మద్యం సేవించి వెళ్లే క్రమంలో తాగుబోతులు బైక్‌లపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తెలిపారు. దీనిని గ్రామపంచాయతీ పాలకవర్గం, ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రదేశంలో నుండి మద్యం షాపును తొలగించాలని విద్యార్థులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తునికాకు కల్లాలు లేక అడవి బిడ్డల ఉపాధికి గండి



**ప్రజాపక్షం/నేరడిగొండ:** అటవీ ఉత్పత్తులకు నిలయమైన ఆదిలాబాద్ జిల్లాలో తునికాకు కల్లాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆదివాసీ, గిరిజన కూలీల ఉపాధి దెబ్బంతింటోంది. ప్రతి ఏటా వేసవి కాలంలో సుమారు నెల రోజుల పాటు చేతినిండా పని కల్పించే తునికాకు సేకరణపై ఈసారి అగమ్యగోచర పరిస్థితి నెల కొది. సాధారణంగా మార్చి నెలలో ప్రూనింగ్ పూర్తి చేసి, ఏప్రిల్ నుండి నాణ్యమైన ఆకును సేకరించి కల్లాల్లో విక్రయించి కూలీలు ఆదాయం పొందుతారు. నేరడిగొండ మండలంలోని తర్ణం యూనిట్ పరిధిలో నాణ్యమైన తునికాకు లభిస్తుందనే పేరుంది. అయితే, గత కొన్ని ఏళ్లుగా టెండర్ల ప్రక్రియలో కాంట్రాక్టర్లు ఆసక్తి సూపకపోవడం, అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో కల్లాలు ఏర్పాటు కావడం లేదు. దీంతో అటవీ ఉత్పత్తులపైనే ఆధారపడి జీవించే గిరిజన కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇప్పపువ్వు, బంక, మొర్రి పండ్లు సేకరించినప్పటికి, తునికాకు ద్వారా వచ్చే ప్రధాన ఆదాయాన్ని కోల్పోతున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి, తక్షణమే కల్లాలు ఏర్పాటు చేసి తమకు ఉపాధి కల్పించాలని గిరిజన కూలీలు కోరుతున్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి:**మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని, చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని, 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, చిన్నతనం నుంచే అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారని, అతి చిన్న వయస్సులో కేంద్ర మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని జైళ్ళ జీవితాన్ని గడిపారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. ఆయన స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని,వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## సంఘు అభివృద్ధికి కృషి చేస్తాం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**దుబ్బవాడ మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, కార్యదర్శి ఆగ సురేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సంఘం ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తోట ప్రసాద్, కార్యదర్శిగా ఆగ సురేష్,ఉపాధ్యక్షుడిగా నాగుల జైపాల్, క్యాషియర్‌గా ఉసికెల లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తోట శివ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొనికెల నవీన్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్,రామ్ రెడ్డి,నునుగొండ చంద్ర మోహన్,గుర్రాల కిషన్, గందే వేణు గోపాల్, విజయ్, దొమ్మటి శంకర్, సిర్ప నవీన్, షేర్ వేణు, అనిల్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌ను సన్మానించిన మున్నూరు కాపులు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలుపొందిన దొనికెల శిరీష నవీన్‌ను మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో శాలువా, పూల మాలతో ఆమెను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శిరీష నవీన్ మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, ఉపాధ్యక్షుడు నాగుల జైపాల్, కార్యదర్శి ఆగ సురేష్, క్యాషియర్ ఉసికెల లక్ష్మణ్, తోట శివ కుమార్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, నునుగొండ చంద్ర మోహన్, గుర్రాల కిషన్, గందే వేణు గోపాల్, విజయ్, దొమ్మటి శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న రామగుండం పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా ఆది వారం దర్శించుకున్నారు.వారికి ఆలయ అర్చకులు ఆలయ ఆచారం ప్రకారం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ సూపరిండెంట్ సునీల్ శాలువాతో సత్కరించి ,స్వామి వారి చిత్ర పటాన్ని,ప్రసాదం అందజేశారు.వారి వెంట,డీఎస్పీ రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్,ఆలయ అర్చకులు, కపిందేర్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కొమిరెడ్డి రాములుకి ఘన నివాళి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**మెట్‌పల్లి మాజీ శాసనసభ్యులు,సుప్రీంకోర్టు న్యాయవాది స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు మూడో వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వారి తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కౌన్సిలర్ మాసుల ప్రవీణ్, దొనికెల నవీన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, యామ రాజయ్య, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది అబ్దుల్ హఫీజ్, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్ తేజ. పల్లికొండ ప్రవీణ్. బీసీ సంఘం నాయకుడు గోనె ప్రసాద్, న్యాయవాదులు వంగ వేణు, జగన్, నాయకులు భాషెట్టి హరీష్, ఆసిఫ్ కాజా, వాజిద్ బేగ్ తదితరులు హాజరయ్యారు.అందరూ కలిసి రాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, మెట్‌పల్లిని మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి పట్టణ ప్రగతికి కృషి చేసిన రాములు గారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి స్ఫూర్తితో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి వారి ఆశయాలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## ప్రతీ ఆదివారం అంబేద్కర్ స్మరణం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కా ర్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణం కా ర్యక్రమానికి ముఖ్య అతిధిగా టీ.జీ యన్ పీ డీసీ ఎల్ గొల్లపల్లి ఏ ఈ కొక్కు రాకేష్ కు మార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాకేష్ కుమార్ మాట్లాడుతూ అంబేద్క ర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆలోచనలు ,ఆశయాలను సమాజంలో విస్తృతంగా వ్యాప్తి చే యాలని పేర్కొన్నారు.అంబేద్కర్ స్వాతంత్ర్య ఉద్యమానికి కూడా ఎంతో కృషి చేశారని స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా మన భారతదేశానికి అంబేద్కర్ బడుగు బలహీన వ ర్గాలకు న్యాయం చేకూరేలా విలువైన భారత రాజ్యాంగాన్ని అందించిన మహా గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడా రు.దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాటం చేశారని పేర్కొన్నారు .భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి ప్రతి పౌరుడికి సమానత్వం స్వేచ్ఛ న్యాయం అందేలా మార్గం చూపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పట్టణ అధ్యక్షులు సాతల లక్ష్మణ్, శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు సిరికొండ తిరుపతి, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం,వేల్పుల రాజేష్, మద్దూరి నవీన్, సరసాని అనిల్ రెడ్డి, జేరిపోతుల అనిల్, కత్తెర్ల హరీష్, జంగిలి ఎల్లయ్య, లైన్మెన్ అనిల్, సిరికొండ శేఖర్, లచ్చయ్య అంబేద్కర్ వాదులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**క్రీడలతో మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండటమే కాకుండా ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామం లోని యువత ,స్కూల్ పిల్లలకి క్రికెట్ బ్యాట్స్ పంపిణీ చేశారు.కాట్నపల్లి గ్రామం లో వేసవి కాలం లో యువత ,పిల్లలకి ఉపయోగకరం గా ఉండాలని కాట్నపల్లి యువ నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తన ఖర్చులతో క్రికెట్ కిట్స్ అందజేశారు. అనంతరం మనోజ్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలం లో యువత, పిల్లలు మొబైల్ ఫోన్ల పైన కాకుండా ఆటలపైన దృష్టి పెట్టాలని ఊరి లో ఉన్న అన్ని కాలనీల యూత్ కి క్రికెట్ బ్యాట్స్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. నేటి యువత గ్రౌండ్ కి దూరం అవుతున్నారు అని వారికి మొబైల్ ఫోన్ల పైన దృష్టి ఎక్కువ ఉండటం వలన చెడు వ్యసనాలకు గురి అవుతున్నారని యువత వ్యసనాలకు దూరం ఉండాలని గ్రామీణ క్రీడలకి దగ్గర అవ్వాలని వారి కోసం ఎలాంటి సహాయసహకారాలు అయ్యిన చేస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాట్నపల్లి యువత, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి రాజారత్నం




**ప్రజాపక్షం/పెద్దపల్లి :**బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని భాస్కరరావు భవన్లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పెద్దపల్లి జిల్లా డిహెచ్పిఎస్ అధ్యక్షులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఎదిగిన వ్యక్తి కేంద్ర ప్రభుత్వంలో ఉప ప్రధానమంత్రిగా ఎదిగినటువంటి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కుల వివక్షను ఎదుర్కొని ఎన్నో ఆటుపోట్లను కూడా తట్టుకొని ఎదిగిన వ్యక్తి మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని వారి ఆశయాల కోసం ఇప్పుడున్న సమాజం పాటుపడి వారి ఆశయాలు నెరవేరే వరకు పోరాడాలని కులరహిత సమాజం కావాలని తపించిన వారిలో బాబు జగ్జీవన్ రామ్ అని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగినది .ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు సోదరీమణులు అందరూ ఏకమై బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి కంకణ బద్దులు కావాలని కొనియాడారు.దళితులు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సమాజం చదువుకొని జ్ఞానవంతులు కావాలని కోరుకున్నారు .అప్పుడే సమాజంలో మార్పులు వస్తాయని భావించారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కనుకుంట్ల రమేష్ , మారేపల్లి రవికుమార్.చిలుక ప్రసాద్. మల్లయ్య. రొంటాల లింగయ్య,రమేష్,జీవన్ పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డిఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులకు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్,మండల పంచాయతీ అధికారి సుష్మ, సర్పంచ్ లు చంద్రశేఖర్,ప్రసాద్,అంజయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నె రాజారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్, నిమ్మల శేఖర్ రెడ్డి,మహేందర్ బాబు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం బార్ అసోసియేషన్ మరియు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడిన నాగేశ్వర్ రావు, పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అనేక చట్టాలను రూపొందించారని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం కూడా చట్టసభల్లో పోరాడిన మహానేతగా ఆయనను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఈనాటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి మగ్గిడి నరసయ్య, సాంస్కృతిక కార్యదర్శి కాజీపేట స్రవంతి, కోశాధికారి శంకర్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య, కంతి మోహన్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, రాంపల్లి జగన్, జె.డి. సుధాకర్, తలారి రాజశేఖర్, కోల అశోక్, బాస రాములు, బత్తుల నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం వాల్‌పోస్టర్లు,ఫ్లెక్సీల ఆవిష్కరణ

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల కేంద్రంలో ఈ నెల 13వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించబోయే "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలు ,ఫ్లెక్సీలను ఆదివారం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని ఏకం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ సమ్మేళనానికి మండలంలోని హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గ్రామాల వారీగా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని, సోమవారం సాయంత్రం జరిగే ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ సమితి అధ్యక్షులు కాటం నరసింహారెడ్డి, ప్రతినిధులు కట్ల రమేష్, నేదరి లక్ష్మణ్, జడల రాజేశం, సిరిపురం రవి, ఉల్లెందుల రాజశేఖర్, నంది మహిపాల్, గొల్లపెల్లి శేఖర్, మాదారపు కార్తీక్ రావు, లెంకల పెల్లి కళ్యాణ్, పొదం కార్తీక్, పవన్ కళ్యాణ్, బైరా గణేష్, సాయికుమార్, ఉయ్యాల మనోజ్ వివిధ హిందూ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయితుపల్లి బస్సు షెల్టర్‌కు మహర్దశ

**ప్రజాపక్షం/పెగడపల్లి:** గత కొంతకాలంగా నిరుపయోగంగా, అధ్వాన్నంగా మారిన అయితుపల్లి గ్రామ బస్సు షెల్టర్‌కు ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రత్యేక చొరవ తీసుకొని ఈ షెల్టర్‌ను పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎండకు ఎండి, వానకు తడుస్తూ బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది. సర్పంచ్ మ్యాకల అంజమ్మ మల్లయ్య, ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి మరియు వార్డు సభ్యులు కలిసి నిరుపయోగంగా ఉన్న షెల్టర్‌ను శుభ్రం చేయించి, అవసరమైన మరమ్మతులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతంగా మారిందని, గ్రామ అభివృద్ధిలో ఇలాంటి పనులు ఎంతో అవసరమని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు ప్రజల అవసరాలను గుర్తించి పనిచేయడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం /పెగడపల్లి : మండల కేంద్ర మైన పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రేపు (సోమవారం, ఏప్రిల్ 6న) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్ పర్సన్ జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షల అనంతరం కేటరాక్ట్ (శుక్లాలు) ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి, వారిని ఉచితంగా రేకుర్తికి తరలించి ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు.ఆపరేషన్ చేయించుకునే రోగికి మరియు వారితో వచ్చే ఒక సహాయకుడికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. కంటి ఆపరేషన్ కోసం వెళ్లేవారు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్, రెండు జతల బట్టలు, ప్లేటు మరియు గ్లాసు వెంట తెచ్చుకోవాలని సూచించారు. రక్త పరీక్షల నిమిత్తం రూ. 220 చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం9944 132 444 5ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు.

## చేతి పంపులకు మరమ్మతులు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం.మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామంలోని తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో భాగంగా స్వయంగా చొరవ తీసుకుని హ్యాండ్ బోర్ (చేతి పంపులు) మరమ్మతులు చేయించారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామస్తులకు నీటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోమళ్ళ సంధ్య, ప్రజలు రాయమల్లు మల్లయ్య, సదానందం, కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ కూలికి పాముకాటు ఆసుపత్రికి తరలింపు

ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని ఓ రైతు సంబంధించిన ఆడ మగ సీడ్ వరి పొలం మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ వరి పొలంలో బెరుకులు ఏరుతుండగా ఓ పాము కాటు వేయగా తోటి కార్మికులు హుటాహుటిన ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అక్కడి వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మంథని తరలించారు.అక్కడి నుండి పెద్దపల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగుందని తెలిపారు.

# సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ కళకు ఘన సన్మానం



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణిని కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఆదివారం పద్మశాలి ఆత్మీయ సన్మాన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వాయిస్ చైర్మన్, కార్పొరేటర్లకు, కౌన్సిలర్లకు, సర్పంచులకు వార్డు సభ్యులకు కరీంనగర్ పట్టణంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మెతుకు సత్యం, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కరీంనగర్ పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షులు స్వర్గం మల్లేశం, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి పట్టివేత



ప్రజాపక్షం/వేములవాడటౌన్: వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటుచేసుకున్న ఓ హత్య కేసులో ముఖ్య నిందితుడైన కొండపల్లి బుచ్చయ్యను ఆదివారం రోజు వేములవాడ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలలోకి వెళితే, 2011 సంవత్సరంలో వేములవాడలో కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయబడింది. అనంతరం విచారణ పూర్తయ్యి నిందితుడికి శిక్ష విధించబడినప్పటికీ, కొండపల్లి బుచ్చయ్య చాలా సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో న్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, పోలీసుల ప్రత్యేక చర్యల ఫలితంగా ఆదివారం రోజు ఎస్సై శ్రీ రామ్మోహన్, కానిస్టేబుళ్లు గోపాల్ ఇమ్రాన్‌లతో కలిసి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం అతనిని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. ఈ సందర్భంగా సిఐ వీరప్రసాద్ నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సై సిబ్బందిని అభినందించారు.

# మున్సిపల్ సమ్మర్ క్యాంపులో ప్రైవేటు పిఇటిలకు ప్రాధాన్యత

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపు లలో ప్రైవేట్ పీ ఈ టీ లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ అన్నారు. జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ లీగ్ క్రికెట్ ట్రోఫీ ఆదివారంతో ముగిసింది. స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందని విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్దే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ సంవత్సరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పీ ఈ టీ లు క్రీడారంగంలో జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోనే ముందంజలో నిలుపాలని సూచించారు. జిల్లా ప్రైవేటు పిఈటి సంఘానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో బిజీ బిజీగా ఉండే పీఈటీలు ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. పేటా టివిస్ అధ్యక్షులు బాబు శ్రీనివాస్ గౌడ్, శ్లోక స్పోర్ట్స్ నిర్వాహకులు బూర్ల అనిల్, అమృత్, ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్ గౌడ్, దారం గౌతంరెడ్డి, కోశాధికారి కంకటి అనూప్ కుమార్, సిలివేరి మహేందర్, భార విద్యాసాగర్, మహేష్, ఆనంద్, శ్రీధర్, మనీ, వినయ్, ఉదయ్, రామకృష్ణ, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కనకం సమ్మయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కటకం లోకేష్ తోపాటు సుమారు 150 మంది ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న పిఈటిలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్‌కి సన్మానం



ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఆగ్రో ఫెర్టిలైజర్ దుకాణం ముందర ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాపాయ స్థితికి చేరుకోగా,ఆర్ఎంపీ వైద్య నిపుణుడి సమయస్ఫూర్తితో అతను ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదంలో కాశిరెడ్డి నారాయణరెడ్డి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు.అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న ఆర్ఎంపీ వైద్య నిపుణుడు పిప్పోజి మహేందర్ బాబు పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి, వెంటనే సిపిఆర్ (Cardio Pulmonary Resuscitation) చేశారు.ఆయన చేసిన సకాల సహాయంతో బాధితుడు కొద్దిసేపటికి మళ్లీ స్పృహలోకి రావడం జరిగింది.తదుపరి బాధితుడిని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు అతనికి అవసరమైన చికిత్స అందిస్తున్నారు.ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ అనిల్ మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సిపిఆర్ చేయడం వల్లనే బాధితుడి ప్రాణం కాపాడబడిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ఎంపీ మహేందర్ బాబు చేసిన సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి ప్రాథమిక చికిత్సా పద్ధతులపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందికార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,గన్నె రాజిరెడ్డి,అడ్వకేట్అల్లే పురుషోత్తం, ఏనుగు మల్లారెడ్డి, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, మున్న, అల్లకొండ సుదర్శన్, దేపుని రవి నిమ్మల శేఖర్ రెడ్డి, కుంబాల శ్రీనివాస్ మాజీ సర్పంచులు ,నాయకులు,తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడిని నిర్మూలనకు బోరు నిర్మాణం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : వేసవికాలంలో ప్రజలకు నీటి ఎద్దడిని నిర్మూలించేందుకే నూతన బోరును వేయించడం జరిగిందని సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్ అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో వేసవికాలం వస్తున్నందున త్రాగునీటి కోసం పోచమ్మ బావి వద్ద గ్రామపంచాయతీ నిధులతో నూతన బోరును వేయించారు. అనంతరం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామంలో ఏ ఒక్కరూ నీటి సమస్యతో బాధపడకుండా ముందస్తుగా సమస్యను గుర్తించి బోరును వేయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ ఉప సర్పంచ్ గుమ్మడి మమతా వేణు, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## సర్పంచ్ భూమేష్‌కు ఆత్మీయ సన్మానం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజు పల్లి గ్రామ సర్పంచ్ దికొండ భూమేష్ కుమార్ కు ఉమ్మడి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానాన్ని అందుకున్నారు.కరీంనగర్ పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా పద్మశాలి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐతరాజు పల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా ఆల్ ఇండియా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి దికొండ భూమేష్ కుమార్ ను పూలబుకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పద్మశాలీలు ఐక్యంగా ఉండి రాజకీయంగా రాణించాలని పద్మశాలిల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. పద్మశాలి సంఘం జిల్లా రాష్ట్ర నాయకులకు సర్పంచ్ భూమేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి నూతన బోరు ఏర్పాటు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గౌడ కుటుంబాలకు ఆరాధ్య దైవం అయిన ఎల్లమ్మ గుడికి నీటి సమస్య తెలుసుకొని సుమారుగా ఒక లక్ష రూపాయల తన స్వంత ఖర్చులతో నూతన బోరు వెపించిన కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్యావెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ చొప్పరి సదానందం,ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొద్ద బాలాజీ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా,యువజన మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడవిశ్రీరాంపూర్ గ్రామ పెద్దలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం ఖమ్మంపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అల్లం గోవర్ధన్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం,ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొద్ద బాలాజీ, ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా,బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,యువజన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్ హాజరై, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాట విడుదల చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వారివెంట గ్రామ శాఖ అధ్యక్షులు పర్వ ఓదెలు, ఏఎంసీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య, గ్రామ యువజన అధ్యక్షులు వార్డుసభ్యులు దొమ్మటి రాజేందర్, సీనియర్ నాయకులు జక్కుల సాయి,అల్లం స్వామి,లక్కం ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం అధ్యక్షుడిగా బొడిగే సాయికృష్ణ ఎన్నిక



ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో గౌడ యువజన సంఘానికి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షునిగా బొడిగే సాయికృష్ణ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో సాయికృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘం బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన మాజీ అధ్యక్షుడు బొడిగే గంగరాజు తో పాటు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/జమ్మికుంట:జమ్మికుంట పట్టణ పరిధిలోని మారుతి నగర్ హుజురాబాద్ రోడ్ లో దుర్గాభవాని ఫ్లై యాష్ బ్రిక్స్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ఆదివారం ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆకుల శశిరేఖా నరసయ్య దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని స్థానిక 8 వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్ 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము 11వ వార్డు కౌన్సిలర్ పొన గంటి విష్ణులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవికాలంలో ఈ ప్రాంతంలో రైతులు రైతు కూలీలు ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ తమ మనవరాలు ఐరా పేరు మీద ఏర్పాటు చేసిన ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుతం చలివేంద్రం తో పాటు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

# రాజన్న ఆలయం అభివృద్ధి భక్తుడి లక్ష విరాళం

ప్రజాపక్షం/ వేములవాడ : శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయం అభివృద్ధిలో భాగంగా భక్తులు తమ వంతు సహకారం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ నగర్కు చెందిన జొన్నగాని రాజేష్ గౌడ్ – సరిత దంపతులు తండ్రి జొన్నగాని యాదగిరి కుటుంబ సభ్యులతో కలిసి, స్వామివారి ఆలయ అభివృద్ధి నిధికి ఒక లక్ష రూపాయలు విరాళంగా సమర్పించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేసి లడ్డూ ప్రసాదం అందించారు. ఈ విరాళాన్ని సహాయక కార్యనిర్వాహణ అధికారి శ్రావణ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ అడ్వైజర్ ఆగమరావు, జూనియర్ అసిస్టెంట్ మమత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

## టిజిఎన్‌పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని టి జి ఎన్ పి డి సి ఎల్ సీఎం డి కర్నాటి రాహుల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం సిరిసిల్ల పర్యటనలో భాగంగా పవర్ లూమ్ పరిశ్రమను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గాల పనితీరు, విద్యుత్ వినియోగ విధానం, ఉత్పత్తి ప్రక్రియలను స్వయంగా పరిశీలించి మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తుందని అన్నారు. పరిశ్రమలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా విద్యుత్ ఆదా సాధించడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే అవకాశాలపై అధికారులతో చర్చించారు. తరువాత నేతన్నలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. నేతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ రాయితీలు, లో ఓల్టేజ్ సమస్యలు నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై కార్మికులు తమ విన్నపాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన సీఎండీ, నేతన్నల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నామని ,పరిశ్రమలకు అవసరమైన నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం టీజీఎన్పీడీసీయల్ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని నేతన్నల జీవనోపాధి మెరుగుదలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# వివేకానంద పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



ప్రజాపక్షం / జన్నారం :జన్నారం మండలంలోని వివేకానంద పాఠశాలలో యూకేజీ చిన్నారుల కోసం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. యూకేజీ విద్యను పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలో మొదటి తరగతిలోకి ప్రవేశించనున్న చిన్నారులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. చిన్నారుల్లో విద్యా పట్ల ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు. చిన్న వయసులోనే విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నప్పటికీ వివేకానంద పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కార విలువలను నేర్పించడం ప్రశంసనీయమని తెలిపారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణీయమైన దుస్తులు ధరింపజేసి వేదికపై అభినందించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్ చార్జ్‌లు తిరుపతి, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మందగూడలో ఉచిత ఆన్‌లైన్ సేవలు

ప్రజాపక్షం / తిర్యాని :గ్రామ ప్రజలకు రేషన్ కార్డుల కోసం ఉచిత ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నట్లు తిర్యాని మండలంలోని మందగూడ సర్పంచ్ తుమ్రం గోపాల్ తెలిపారు. ఆదివారం మందగూడ గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు, మార్పులు లేదా చేర్పుల కోసం దరఖాస్తులు సమర్పించిన వారికి ఉచితంగా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసి కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు మండల ఆఫీస్ లేదా ఇతర కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఏవైనా పనులు ఉంటే తనకు తెలపాలని, తానే పూర్తి చేసి ఇస్తానని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ సేవల ద్వారా గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి అటవీ శాఖ కృషి

## జిల్లా ఫారెస్ట్ అధికారి నిరంజన్ కుమార్



ప్రజాపక్షం / తిర్యాని :మారుమూల గ్రామాల అభివృద్ధికి అటవీ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి నిరంజన్ కుమార్ తెలిపారు. ఆదివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని మంగి గ్రామపంచాయతీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో రాత్రి వేళల్లో సౌకర్యంగా ఉండేందుకు సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారి సౌకర్యం మెరుగుపరచాలని గ్రామ సర్పంచ్ వినోద్ నాయకులతో కలిసి డిఎఫ్ఒకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన నిరంజన్ కుమార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. సోలార్ లైట్లు, బోర్వెల్ వంటి పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నామని, రహదారి అభివృద్ధిపై కూడా చర్యలు తీసుకుంటామని డిఎఫ్ఒ పేర్కొన్నారు. గ్రామస్తుల విన్నపాలను పరిశీలించి దశలవారీగా పనులు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తోర ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్వెల్ ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా డిఎఫ్ఒ నిరంజన్ కుమార్‌ను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేంజర్ సరోజ, అటవీ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా పుసల సంఘం ప్రధానకార్యదర్శిగా మద్దివేని శ్రీధర్

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:రాజన్నసిరిసిల్లా జిల్లా కు మండలంలోని గొల్లపల్లి గ్రామవాస్తవ్యులు జిల్లా పుసల సంఘం అధ్యక్షుడిగా మద్దివేని లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం సంఘం అధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌ను ఏకగ్రీవం చేయగా అందరు సంఘసభ్యులు హర్షించారు.వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.సంఘం నుండి జిల్లా స్థాయిలో ఉన్నతపదవులు పొందడం గర్వించదగినదన్నారు.ఐక్యతకు పుసల సంఘం నిదర్శనమని అన్నారు.రాష్ట్రకమిటి వర్కింగ్ అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా కమ్మంగణేష్‌ను అభినందించారు,కోశాధికారిగా నాగిశెట్టి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులకు సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గొల్లపల్లి కులసంఘం,ఎల్లారెడ్డిపేట సంఘం సభ్యులు అభిందించిన వారిలో ఉన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా తడగొండ విజయ్ కుమార్

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు.ఉత్సవ కమిటీ చైర్మన్ గా తడగొండ విజయ్ కుమార్,ఉపాధ్యక్షులుగా తాండ్ర కిరణ్ , సంగేమ్ కళ్యాణ్,ప్రధాన కార్యదర్శిగా మద్దూరి నవీన్ ,కార్యదర్శిగా చెపుల మద్ది సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 14న నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మహనీయుని ఆశయాలను యావత్ ప్రజానీకానికి తెలియజే సేలా జయంతి ఉత్సవాల్లో అన్ని గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు భాగస్వాములు అయి విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముల్కల శ్రీనివాస్ ,చిర్ర దిలీప్,కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు .

# యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని గుంజపడుగు యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.గ్రామంలోని యాదవ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా యాదవ సంఘం అధ్యక్షులుగా మారం కొమురయ్య ,ఉపాధ్యక్షులుగా మారం మనోహర్,ప్రధాన కార్యదర్శిగా పోలవేణి భూమేష్ ,కోశాధికారిగా పొలం లచ్చయ్య, సభ్యులుగా మారం బొందయ్య ,మారం పెద్ద మల్లయ్య ,మారం నర్సన్న,పోలవేణి మల్లయ్య ,మారం పెద్ద చంద్రయ్య ,కాలువ ఐలయ్య ,మారం కొమురయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మారం కొమురయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవిని కట్టబెట్టిన సంఘం సభ్యులకు రుణపడి ఉంటానని ,యాదవ సామాజిక ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.యాదవుల సమస్యల పరిష్కారం తోపాటు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ యాదవుల హక్కుల సాధన కోసం పాటుపడుతుందన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

ప్రజాపక్షం / సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ఆలయ అభివృద్ధి పనులను చేయాలని కోరుతూ గ్రామ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిశారు. శ్రీ సీతారామచంద్ర, వెంకటేశ్వర, శివాలయం సముదాయంలో మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేకూట అరుణ శేఖర్, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, శాతరాసి లక్ష్మి రాజం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో వేములవాడ మున్సిపల్ పరిధిలో 2 గేదెలు మృతి

ప్రజాపక్షం/ వేములవాడ: వేములవాడ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు అయ్యోరుపల్లి లో ఆదివారం తెల్లవారుజామున పిడుగుపాటుకు 2 పాడి గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన యువరైతు ఉల్లెందుల రఘుపతికి చెందిన పాడి గేదెలు మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు.గేదెల విలువ దాదాపు లక్ష యాభై వేల వరకు ఉంటుందని రైతు రఘుపతి తెలిపారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# భీమేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎండి



ప్రజాపక్షం/వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని టీజీఎన్పీడీసీయల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సీఎండీకి అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు అందజేయగా ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి ఏఈఓ జి.శ్రవణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోఅర్చకులు,వేదపండితులు,దేవస్థానసిబ్బందిపాల్గొన్నారు.

# శిక్షణ శిబిరాలతో పార్టీ బలోపేతం

ఎంపి గోడం నగేష్



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** పార్టీ బలోపేతానికి, కార్యకర్తల నైపుణ్యాల పెంపునకు శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ తెలిపారు. ఆదివారం తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలోని ఆయేషా గార్డెన్‌లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపి గోడం నగేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగ్ బ్రాహ్మానంద్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ బోయర్, జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి, నాయకులు సము సంతోష్‌రెడ్డి, రాకేష్, తాటిపెల్లి గంగాధర్ రాజు పాల్గొన్నారు.

# జొన్న పంటపై కత్తెర పురుగు దాడి



**ప్రజాపక్షం/నేరడిగొండ:** అన్నదాతకు అడుగడుగునా అవంతరాలు ఎదురవుతున్న సందర్భంలో గత సంవత్సర కాలంగా అతివృష్టి వేరిసి మొక్క జొన్న పంటకు మాత్రమే గతంలో కనిపించిన కత్తెర పురుగు దాడి ఇప్పుడు కుప్టి, కుమారి, తర్లం, తదితర గ్రామాలలో రబి జొన్న పంటపై కనిపించడం చూస్తే మండలంలోని రైతులు ఏ మందులు కట్టాలో తెలియని పరిస్థితులలో ఉన్నారని అంటున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, మండలంలోని అధికారులు తగిన సూచనలు సలహాలు ఇస్తే నివారించడానికి ఏఏ పద్ధతులు అవసరమో తెలుస్తాయని రైతులు అడుగుతున్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు రైతులకు కత్తెర పురుగు దాడి పట్ల అవగాహన కల్పించి జొన్న పంట నాశనం కాకుండా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

**ప్రజాపక్షం/తలమడుగు:** మండల కేంద్రంలో బ్లూ భీమ్ యూత్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజన నాయకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని యూత్ సభ్యులు కొనియాడారు. శివ, రాజు, అజయ్, ఉపేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ 119వ జయంతి



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్:** దేశ తొలి దళిత ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గోడం నగేష్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం / కెరిమెరి :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధిలో, అట్టడుగు వర్గాల సంక్షేమంలో జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్యసామాన్యమని నాయకులు కొనియాడారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో వివిధ శాఖల మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు కంబాల వినేష్, కూటికిల ఆనంద్ రావు, గోగార్ల రాజయ్య, కూటికిల సురేష్, కూటికిల వెంకట స్వామి, సాయి, వడ్లూరి శ్రీనివాస్, కొట్రంగే తిరుపతి, వాడై సోనేరావు, పెందూర్ శ్రీనివాస్, సాజిద్ దేశ్‌ముక్, సుజయత్ ఖాన్, షేక్ కుద్దుస్ పాల్గొన్నారు.

## చింతగూడను బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాగా నామకరణం చేయాలి

సిర్పూర్ ఎమ్మెల్యే

డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని చింతగూడ చౌరస్తాను బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాగా నామకరణం చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మున్సిపల్ అధికారులను కోరారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చింతగూడ చౌరస్తా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతగూడ చౌరస్తా అభివృద్ధికి 50 లక్షల రూపాయలు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభించి సుందరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రధాన రోడ్ల వెడల్పు కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రజలకు, వ్యాపారస్తులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ చైర్మన్ సాహిన్ సుల్తానా, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిత, మున్సిపల్ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర రావు, అలియా బేగం, గజ్జెల లావణ్య, చిప్పకుర్తి శ్రీనివాస్, కచ్చకాయల జ్యోతి, సుభాష్, జయదేవ్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో కామాటీ మృతి

**ప్రజాపక్షం / హాజీపూర్ :** హాజీపూర్ ఎంపీడీవో కార్యాలయంలో కామాటీగా పనిచేస్తున్న కొత్తకొండ తిరుపతి (53) విధి నిర్వహణలో ఉండగానే మృతి చెందారు. ఆదివారం ఉదయం కార్యాలయ ప్రాంగణంలోని మంచంపై ఆయన శవమై కనిపించారు. హాజీపూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన తిరుపతి ఎంపీడీవో కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకు విధులకు వెళ్లిన ఆయన, ఆదివారం ఉదయం 8 గంటలైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తిరుపతి కుమారుడు సాయికుమార్ ఉదయం 8:30 గంటల సమయంలో కార్యాలయానికి వెళ్లి చూడగా, వరండాలోని మంచంపై తండ్రి మృతదేహం కనిపించింది. రాత్రి విధుల్లో ఉన్న సమయంలో అనారోగ్యం కారణంగా మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. తండ్రి మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని కుమారుడు సాయికుమార్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో తాళ్లపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# గాలివాన బాధితులకు తక్షణ సాయం అందించాలి



**ప్రజాపక్షం / కెరమెరి :** భారీ గాలివాన కారణంగా నష్టపోయిన పేద కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. కెరమెరి మండల పరిధిలోని పిప్రి గ్రామంలో శనివారం రాత్రి వీచిన గాలివానకు పలువురి ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం గోయిగాం సర్పంచ్ ఆనందరావుతో కలిసి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధితులకు అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునీర్ అహ్మద్ స్థానిక తహసిల్దార్‌తో ఫోన్లో మాట్లాడి బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం తరపున నివాస పునర్నిర్మాణం కోసం అవసరమైన సహకారం అందిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. విపత్తు సమయంలో పేదలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. రింగంగాట్ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్‌లు రామదాసు, గర్నూలే దత్తు, వార్డు సభ్యులు మాధవి రాజు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీకి ఘన సన్మానం

**ప్రజాపక్షం/మల్హర్ :** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన కమిటీ చైర్మన్ దన్నపునేని అశోక్ రావు, వైస్ చైర్మన్ కామ బాపు, బొబ్బిలి నరేష్, ప్రధాన కార్యదర్శి రావుల అంజనేయులు, కోశాధికారి రేపాల హరీష్, ప్రచార కార్యదర్శులు బూడిద రాజసమ్మయ్య, చొప్పరి రాజు, తో పాటు కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ముందుగా చైర్మన్ కు శాలువాతో సత్కరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి కృపతో తమకు దక్కిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దేవర్నేని రాజేశ్వరరావు, కేసారపు చంద్రయ్య, రావుల మొగిలి, ముడితనపెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ పూర్ణిమను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** వచ్చే నెల 1న జరగనున్న గౌతమ బుద్ధుని 2570వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, సాధారణ సెలవు ప్రకటించాలని భారతీయ బౌద్ధ మహాసభ డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాజాడే ప్రజ్ఞాకుమార్, జిల్లా అధ్యక్షులు విట్టల్ బుక్లే మాట్లాడుతూ దేశంలోనే 15 రాష్ట్రాల్లో బుద్ధ జయంతికి సెలవు ఉందని, తెలంగాణలోనూ సుమారు 40 లక్షల మంది బౌద్ధులు ఉన్నారని తెలిపారు. ఈ నెల 6న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిప్పిరిగ్రామం వేదికగా బుద్ధ పూర్ణిమను అధికారికంగా నిర్వహించేలా ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దయానంద్ పోటపోడే, మాజీ జిల్లా అధ్యక్షులు దయానంద్ కంబ్లే, రాహుల్ జందాడే పాల్గొన్నారు.

## అగ్గిమల్ల గణేష్ మహారాజ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/ మావల:** ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ అగ్గిమల్ల గణేష్ మహారాజ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం రిమ్స్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయనపై ఉన్న అభిమానంతో సుమారు 20 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సమాజంలో దోపిడీకి గురవుతున్న అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు. మహాత్మా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరాంల ఆశయ సాధనలో భాగంగా పేద ప్రజలకు సేవలు అందిస్తామని పేర్కొన్నారు. నిస్వార్థంగా సేవ చేసే వారికే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.కజ్జర్ల ఉప సర్పంచ్ గంగన్న, మాదిగ జాగృతి సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్, నాయకులు సుధాకర్, విను కుమార్, శ్రీనివాస్, సతీష్, శ్రీధర్, వినీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ (బాబూజీ) జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించి మాట్లాడారు. బాబూజీ దేశానికి చేసిన సేవలు అపారమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధునిగా, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన మహానీయుడిగా ఆయనను అభివర్ణించారు. 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా సేవలందిస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా తోడ్పడిన బాబూజీ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎల్‌ఒసి అందజేత



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల కేంద్రానికి చెందిన మద్నూర్ లావణ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కాగా ఆమె వైద్య చికిత్స కోసం రూ.1.50 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి ఆదివారం తన నివాసంలో బాధి త కుటుంబ సభ్యులకు ప్రశాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తమకు ఆర్థిక సాయమందించి చికిత్సకు తోడ్పడిన ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** దేశానికి ఎక్కువ సార్లు కేంద్ర మంత్రిగా పని చేసిన ఘనత బాబు జగ్జీవన్‌రామ్‌దేనని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా రైల్వే కమాన్ వద్ద ఆయన విగ్రహానికి సీపీఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘననివాళులర్పించి మాట్లాడారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఓమయ్య, రఘురాం, కుశాల్, గోవర్ధన్ పాల్గన్నారు.



## ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల శ్రీరాంపూర్ ఐఎన్‌టియుసి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఆదివారం ఏరియాలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు మాట్లాడారు. జనక్ ప్రసాద్‌కు దక్కిన ఈ గౌరవం కార్మిక ఉద్యమానికి గర్వకారణమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా కార్మిక హక్కుల పరిరక్షణలో, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్‌గా కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. న్యూఢిల్లీలోని కాన్ స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జిహెచ్‌ఆర్టి ఇండియా సంస్థ, డబ్ల్యూఇబిబిఐసి యూనివర్సిటీ, ఏఐయు యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఈ డాక్టరేట్



ప్రదానం చేసినట్లు వెల్లడించారు. కార్మికుల ఐక్యతను బలోపేతం చేసిన అరుదైన నాయకుడిగా జనక్ ప్రసాద్‌ను అభివర్ణించారు. ఐఎన్‌టియుసి నాయకులు సిహెచ్. భీమ్రావు, కలవేన శ్యామ్, గరిగే స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, ల్యాగల శ్రీనివాస్, మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, మనోజ్, జీవన్ రావు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అగర్‌గూడలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట :** పెంచికల్‌పేట మండలంలోని అగర్‌గూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో మంజూరైన నిధులతో సిసి రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి కొబ్బరికాయ కొట్టి ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అంతర్గత రహదారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో బురదమయంగా మారుతున్న వీధులకు ప్రాధాన్యతనిస్తూ ఈ సిసి



రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోగయ్య, సత్తయ్య, అంజన్న, సదాశివు, సాయి, శంకరమ్మ, సావిత్రి, శ్రీను, నాయకులు రాజు పాల్గొన్నారు.

## యువత ఫోన్లో కాకుండా మైదానంలో గడపాలి..

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** యువత తమ సమయాన్ని ఫోన్లో కాకుండా మైదానంలో గడపాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఆదివారం కేశాపూర్‌లో వైద్యులు అభినవ్, కిరణ్ కుమార్, చైతన్య కుమార్, ప్రశాంత్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన రాకెట్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం వైద్యమే కాకుండా యువత కోసం క్రికెట్ మైదానాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. నిజామాబాద్‌లో ఆశించిన స్థాయిలో సౌకర్యాలు లేకపోవడం క్రీడాకారులకు శాపంగా మారిందన్నారు. జిల్లాలో ఎటువంటి సౌకర్యాలు లేకున్నా అంతర్జాతీయ స్థాయిలో ఆయా క్రీడా అంశాల్లో రాణిస్తున్న క్రీడాకారులు ఎందరో ఉన్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ జిల్లాలో మాత్రం స్టేడియం లేకపోవడం శోచ




నీయమన్నారు. ఇప్పటికే తాను స్టేడియం విషయం అనేక సార్లు ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లానని గుర్తుచేశారు. అలాగే యువత డ్రగ్స్, మద్యం వైపు కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నగర మేయర్ ఉమారాణి, డిసిపి బస్వారెడ్డి, కేశాపూర్ సర్పంచ్ గంగాధర్, డాక్టర్ మోతీలాల్, బిజెపి కార్పొరేటర్‌లు మటం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని నిస్వార్థ నాయకుడు జగ్జీవన్ రామ్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** భారతావనిలో మచ్చలేని నిస్వార్థ నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్న తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఎడపల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెవెళ్లే అవసరం ఏంతైనా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు కుర్నాపల్లి, ఎఆర్పీ క్యాంప్, మంగల్పహాడ్ గ్రామాలలో బబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మంగళ్పహాడ్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక నాయకులు పలమాలలు వేసి నివాళులు అర పించారు. అలాగే జాన్కంపేట్ గ్రామంలో మాదిగ దండోరా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిఎల్‌ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మాట్లాడారు. అనగారిణ వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ చూపిన బాటలో అందరూ నడవాలని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయా గ్రామాలో నిర్వహించిన కార్యక్రమాలలో అంబేడ్కర్ సంఘం నాయకులు యువజన సంఘం సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సభను అడ్డుకుంటాం

**ప్రజాపక్షం/నేరడిగొండః** మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సీఎం సభను అడ్డుకుంటామని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్, మండల మాజీ సర్పంచులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కట్టిన గ్రామ పంచాయతీ భవనాల బిల్లులు ఇప్పటి వరకు అందక అప్పుల ఊబిలో కూరుకున్నామని, ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి మా బిల్లులను తక్షణమే విడుదల చేసి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. లేని యెడల నేటి సీఎం సభను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక న్యాయసాధకుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను నిజామాబాద్ అర్బన్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయాల్లో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### పోలీసు కమిషనర్ కార్యాలయంలో...

నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు కమిషనర్ కార్యాలయంలో అదనపు డిసిపి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డిసిపి (సి.ఏ.ఆర్.) కె. రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్‌లో ఓ సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ చిన్నప్పుడే కుల వివక్షకు, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారన్నారు. విద్య ద్వారానే మార్పు సాధ్యమని, అంటరానితనాన్ని నిర్మూలించడానికి అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించడానికి 1935లో అఖిల భారత అనగారిన వర్గాల లీగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ దేశంలో బలహీన వర్గాల పౌరులకు సాధికారత కల్పించే వరకు ఈ దేశంలో బలహీన వర్గాల పౌరులు స్వేచ్ఛగా ఉండలేరని దాని కొరకు నిరంతరం పోరాటం చేసి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సతీష్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ వినోద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐలు సంతోష్ రెడ్డి, సాయన్న, సిసిఆర్‌బి, ఎస్ఐలు శివరాం, విజయ్ కుమార్, పోలీసు కార్యాలయం సూపరింటెండెంట్ శంకర్, పోలీసు కార్యాలయ సిబ్బంది, సిసిఆర్‌బి సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది, సెంట్రల్ కంప్లైంట్ సెల్ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి సంఘ పెద్దలు పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను వక్తలు స్మరించుకున్నారు. ఈసుమన్ కపిల్, గోపి, నవీన్, వార్డు సభ్యులు కావేరి, లత, సంఘ సభ్యులు, పాల్గొనగా అతిథిగా మోర్తాడ్ మండల సర్పంచ్ బోగా ఆనంద్, ఉప సర్పంచ్ సామా శ్రీనివాస్, దండు గంగాధర్, టి.గురవయ్య, కాసర్ల అనంతరావు, డాక్టర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి మృతి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** పోలీస్‌స్టేషన్ పరిధిలోని బెజ్జోరా గ్రామానికి చెందిన సూర్ల శ్రీనివాస్(44) ట్రాక్టర్ పై నుండి పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం శ్రీనివాస్ పొలం నుండి వడ్లను ఇంటికి తీసుకవస్తుండగా గ్రామశివారులో ప్రమాదవశాత్తు తను నడుపుతున్న ట్రాక్టర్ మీద నుండి కింద పడిపోగా తలకు తీవ్ర గాయమై రక్తస్రావంతో చనిపోయాడని తెలిపారు. మృతుని కుమారుడు విష్ణువర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



**ప్రజాపక్షం / జన్నారం :** సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జన్నారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితాంతం పేద ప్రజల ఉన్నతి కోసం కృషి చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన ఉద్యమాలు, అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. జగ్జీన్ రామ్ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్, అంబేడ్కర్ అవార్డు గ్రహీత బోర్లాకుంట ప్రభుదాస్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపెల్లి ఇందాయ్య, ఎస్‌టి, ఎస్‌సి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాధవత్ ప్రకాష్ నాయక్, నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్, సామాజిక వేత్త మామిడి విజయ్, అంబేడ్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు దుమల్ల ప్రశాంత్, తాపీ మేస్త్రి సంఘం మండల అధ్యక్షులు ముల్కల్లా ప్రభాకర్, అంబేడ్కర్ వాదులు పులిశెట్టి శ్రీనివాస్, అబ్దుల్ ముజ్జు, జాడి వెంకటేష్, ఐలవేణి రవి, దుమల్ల రెడ్డి, దుర్గం లక్ష్మణ్, దుమల్ల అరుణ్, దుమల్ల లింగన్న పాల్గొన్నారు.



**మందమర్రి :** మహనీయ స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల హక్కుల పరిరక్షకుడు బాబు జగ్జీవన్ రాం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో జగ్జీవన్ రాం కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వెనుకబడిన వర్గాల నుంచి ఎదిగి బాబూజీగా దేశవ్యాప్త గౌరవం పొందారని పేర్కొన్నారు. భారత పార్లమెంటులో నాలుగు దశాబ్దాలకు పైగా వివిధ కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహించి, ఉప ప్రధానిగా దేశ సేవలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని కమిషనర్ వివరించారు. ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ద్వారా అంటరాని వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. భారతదేశ తొలి కార్మిక మంత్రిగా సేవలందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా సామాజిక న్యాయ సూత్రాలను రాజ్యాంగంలో ప్రతిఫలింపజేయడంలో ఆయన పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడి అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మారిశెట్టి గోపీకృష్ణ, ఇన్ చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, సిస్టమ్ మేనేజర్ అకారి శిరీష్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బొల్లు శ్యాంబాబు, ఉప్పు రవీందర్, తగరం రవి, మామిడిపెల్లి తిరుపతి పాల్గొన్నారు.

**సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ పాఠశాలలో ఆయ గ్రామ పంచాయితీలతో పాటు పెంబట్ల గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ కొలపాక రాధ రాజు ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ఉప ప్రధానమంత్రి స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రాం పలువురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గీత, మండల అధ్యక్షుడు పూదురి శోభన్, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, సిఏలు, ఉత్సవ కమిటీ కో కన్వీనర్ గంగాధర్, లక్ష్మిరాజం, గ్రామ పంచాయతీ సిబ్బందిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవను కొనియాడారు. ఇక్కడ ముత్తారం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు చల్ల సమ్మయ్య,ఎఎంసీ మాజీ డైరెక్టర్ పప్పు చంద్రమౌళి, వార్డు సభ్యులు పింగళి మౌనిక సురేందర్, మొగిలి ప్రశాంత్, నాయకులు ఆలుగం రాజన్న,కలవేన బాలమల్లు, గుడి శ్రీనివాస్ రెడ్డి, పింగళి యుగంధర్ రెడ్డి, రామిండ్ల శ్రీశైలం,మల్యాల రాజయ్య పాల్గొన్నారు.



**సుల్తానాబాద్ :** స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ న్యాతరి ప్రభాకర్ అన్నారు.ఆదివారం బాబు జగజీవన్ రామ్119,వ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగజీవన్ రామ్ మాజీ ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు అందించి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అంతేకాకుండా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఆరెపల్లి రాహుల్, ఆరెపల్లి రాకేష్, చిలుక రాజేశం, కోశాధికారి ఆర్నకొండ నరసయ్య, కార్యదర్శి చిలుముల ప్రదీప్, కమిటీ ముఖ్య గౌరవ సలహాదారులు సంకెనపల్లి లక్ష్మణ్, కల్వల శ్రీనివాస్, న్యా తరి శ్రీనివాస్, ఆరెపల్లి ఇలా రావు, తిప్పారపు దయాకర్,తాళ్లపల్లి లక్ష్మణ్, ఏ నగందుల నాంపల్లి,మాజీ ఎంపీటీసీ జోగు శ్రీనివాస్, పాల్గొన్నారు.

**రాయికల్ :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మున్సిపల్ కమీషనర్, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మున్సిపల్ కమీషనర్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు జగ్జీవన్ రామ్ గారి జీవిత విశేషాలను, దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**పెగడపల్లి :** మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని, ప్రముఖ సామాజిక వేత్త స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో,అలాగే అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు మరియు మండల దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, వివిధ శాఖల మంత్రిగా మరియు ఉప ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం ఆయన పడ్డ శ్రమను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఒరగల అరుణ శ్రీనివాస్, సంధి రాజమణి మల్లారెడ్డి, పులి రాజేశం, ఇస్లావత్ రమేష్ నాయక్, మోకానపల్లి గోపాల్, మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, వెల్మ బలరాం రెడ్డి, పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, కిషన్, మహేష్, ఉప సర్పంచ్ ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, బత్తుల ప్రదీప్, మండల నాయకులు కడారి తిరుపతి, తోట మల్లేశం, నీరటి రాజ్ కుమార్, ముదుగంటి పవన్ రెడ్డి, బొడ్డు రమేష్, ఐలేని వంశీధర్ రావు, ఇస్లావత్ రవి నాయక్, మల్యాల ఎల్లయ్య, కేసవేణి సంజీవ్, ఇరుగురాల్ల భూమేశ్వర్, శనిగరపు ప్రవీణ్, రాచర్ల సురేష్, కొత్తూరు బాబు, బొమ్మన పురుషోత్తం, దీకొండ అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండల కేంద్రంలో హై స్కూల్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి మాదిగ సంఘం సభ్యులు,వర్ష కొండ లో సర్పంచ్ ఫోన్ కంటి చిన్న వెంకటలు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో నల్లూరి సాగర్, కనక జగన్ విక్రమ్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

**గొల్లపల్లి :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు ,అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం,అంబేద్కర్ సంఘం సంయుక్తంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ముఖ్యంగా అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు.భారత పార్లమెంటరీ వ్యవస్థలో సుదీర్ఘ కాలం పాటు వివిధ శాఖల మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.భారతదేశానికి జగ్జీవన్ రామ్ మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా,వ్యవసాయ శాఖ,రక్షణ శాఖ,రవాణా శాఖ,రైల్వే శాఖ,ఆర్థిక శాఖ, నీటి పారుదల శాఖ మంత్రిగా అదేవిధంగా భారతదేశానికి ఉప ప్రధానిగా వారు అనేక సేవలు చేశారని గుర్తుచేశారు.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరు పూర్తిగా తీసుకోవాలని ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

**హుజురాబాద్ :** దేశంలో సామాజిక న్యాయం అందరికి అందేలా కొట్లాడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మన స్వయం పాలనలో దేశ ప్రగతిలో పాలు పంచుకున్నారని, వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని కాంక్షిస్తుందని అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**జమ్మికుంట:** జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుక పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ గారు పేరెందిన స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు అతను బాబూజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ కేంద్ర మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతని కీలకపాత్ర పోషించాడు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడెపు గుడెపుసారంగపాని ఇల్లంతకుంట ఘండల్ ప్రెసిడెంట్ పెద్ధి కుమార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చందరాజు, ఒగ్గు రమేష్, కుతాడి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి బొనగాని వీరన్న, యండి సలీం, యువజన నాయకులు మహేశ పోతుల శ్రీనివాస్, సలీం, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రేకొండ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సంఘం అధ్యక్షుడు బోయిని అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిని అశోక్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ ఏప్రిల్ 5,1908న బీహార్ రాష్ట్రంలో జన్మించి భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి సేవలందించారని అన్నారు. మామిడి అంజయ్య, మైలారం లచ్చయ్య, కొంకటి మొగిలి, బోయిని రాజు, కొడ ముంజ మధు, బోయిని విజయ్, బోయిని పటేల్, బోయిని అనిల్, చెంచల నాగరాజు, మేకల మహేష్,పెల్లి నవీన్ పాల్గొన్నారు.

**వేములవాడ:** వేములవాడ అర్బన్ మండల పరిధిలోని మారుపాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దొబ్బల మల్లేశం ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాణ శిల్పి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, దళిత వర్గాల అభ్యున్నతికి ఆయన పడ్డ కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం ఇతర యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ముస్తాబాద్ :** భారత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తామని సర్పంచ్ తాటిపెల్లి శంకర్ పేర్కొన్నారు. గూడెం గ్రామంలో గ్రామపంచాయతి ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికులకు మద్దతుగా అనేక పోరాటాలు చేశారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని వివరించారు.

## నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభిస్తున్నట్లు ప్రాథమిక సహకార సంఘం సిఇఒ పుట్టి నర్సింహులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరుకానున్నారు. రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**ప్రజాపక్షం/బెజ్జంకి:** భారత దేశ మాజీ ఉప ప్రధాని 119వ జయంతి వేడుకలను ఆదివారం మండల ప్రజా సంఘాల సమన్వయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శానగొండ శరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం ఆయన చేసిన సేవాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఉప సర్పంచ్ దూమాల మహేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, ఎమ్మార్పీస్ మండలాధ్యక్షులు వడ్లూరి పర్శరాములు, మాజీ ఎంపిటీసీ లింగాల లక్ష్మణ్, ఎల శేఖర్ బాబు, రామంచ రవి, లింగాల సురేష్ దీటి బాల్ నర్సు,మాసం బాబు, బోనగిరి శేషు కుమార్, బోనగిరి కొత్త రాజు, ఉప్పులేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కె 20 లీటర్ల నీళ్ల క్యాన్లు



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** ఇస్నాపూర్ 11వ వార్డు సభ్యురాలు సుల్తాన్ పురం ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి పటాన్ చెరు మండల ఇంచార్జ్ ,మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఎన్నికల ప్రచార హామీలో భాగంగా ఇస్నాపూర్ ప్రజలకు రెండు రూపాయలకే 20 లీటర్ల బాబుల్ అందుబాటులో ఉండేలా సేవలందిస్తున్న 11వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ పురం ఈశ్వరమ్మ , వారి తనయుడు దయాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ సర్పంచ్ టూరిగాని వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, పాశం మైలారం, బీఆర్ఎస్వీ నాయకులు మోరాజ్ ఖాన్, ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి , తలారి అంజనేయులు ,బూరిగారి నరేందర్ రెడ్డి, బేగరి వెంకటేష్ ,మాజీ వార్డు సభ్యులు జనార్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గుర్రపు డెక్క తొలగింపు

### నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి అండగా నీలం మధు ముదిరాజ్



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదు. ప్రజల కష్టాల్లో తోడుండటమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. గత కొంత కాలంగా పటాన్‌చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపు డెక్కతో నిండిపోయి ఒక చెరువులా కాకుండా మైదానంలా మారిపోయింది. దీని వల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో వారు ఈ విషయాన్ని నీలం మధుకు వివరించారు. వారి విన్నపాన్ని విన్న వెంటనే నీలం మధు పభుత్వ నిధుల కోసం అధికారుల కోసం వేచి చూస్తూ కాలయాపన చేయకుండా తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత ఐదు రోజుల నుండి జెసిబి యంత్రాలను రంగంలోకి దించి చెరువును శుభ్రం చేయిస్తున్నారు. తమ కష్టాన్ని గుర్తించి సొంత ఖర్చుతో చెరువును పునరుద్ధరిస్తున్న నీలం మధు ఉదారకతకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు గుర్రపు డెక్క నుండి విముక్తి పొందుతుండటంతో మళ్లీ తమ వలలకు చేపలు చిక్కుతాయని తమ జీవనోపాధి ముందుకు సాగుతుందని తెలుపుతూ నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ అదిత్య రెడ్డి, ఎట్టయ్య, వెంకటేష్, దేవరాజ్, రవి, శ్రీశైలం ,గణేష్, నరేందర్, యాదగిరి, లింగం అర్జున్, సాయిలు మత్స్యకారులు పటాన్‌చెరు పట్టణ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్ :** దివంగత బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశ ఉప ప్రధానిగా సేవలందించిన ఆయన జన్మదినాన్ని సమతా దివస్ గా పాటిస్తుండగా, దళితుల అభ్యున్నతి, కుల వివక్షతకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేసినట్లు గుర్తుచేశారు. ముఖ్యంగా రక్షణ శాఖ మంత్రిగా పాక్ యుద్ధంలో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. దళితులు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మా బాయి నర్సింగ రావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, దళిత, ప్రజా సంఘాల నేతలు పొన్నాల కుమార్, మైస రాములు, నీరుడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్‌రామ్

### సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** సామాజిక విప్లవ యోదుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ధూల్మిట్ట గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆదివారం ధూల్మిట్ట మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం సమరం సాగించిన గొప్ప సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. సామాజిక న్యాయ సాధనలో జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, మాజీ జడ్‌పిటిసి నాచగోని పద్మావెంకట్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్‌లు సుద్దాల రేణుక నర్సింహులు, నాచగోని పద్మా లక్ష్మన్ గౌడ్, దుబ్బుడు దీపికా,వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్‌లు నాచగోని నరహరి గౌడ్, పోతరాజు మదు, గ్రామ వార్డు మెంబర్లు మన్నే కవిత రాజేందర్, పోతరాజు కనుకయ్య, గుంటిపల్లి నాగేష్, నాచగోని చందుగౌడ్ తో పాటుగా, ఎంఆర్‌పియస్ సీనియర్ నాయకులు సుందరగిరి బాస్కర్, గ్రామ వివిధ రాజకీయ పార్టీల, మరియు కుల సంఘాల నాయకులతో పాటుగా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ దేవతకు బోనాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం దుర్గమ్మ దేవతకు ఘనంగా బోనాలు తీశారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను పూలదండలు వేపకొమ్మలతో అందంగా అలంకరించి గ్రామ పురవీధుల గుండా ఆటపాటలతో డప్పు చప్పుల నడుమ దుర్గమ్మ దేవతకు గోవిందా అని స్మరించుకుంటూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలు తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.

## నీటి వృథాపై మత్స్యశాఖ చైర్మన్ ఆగ్రహం

**ప్రజాపక్షం/రామాయంపేట:** మండలంలోని కాట్రియాల చెరువు నుండి నిబంధనలకు విరుద్ధంగా, వృథాగా నీటిని తరలిస్తున్నారని గ్రామ మత్స్యశాఖ చైర్మన్ మద్ది నర్సింహులు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది కావాలనే కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ చెరువు నీటిని బయటకు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నీటిమట్టం వేగంగా తగ్గిపోవడం వల్ల చెరువులో ఉన్న చేపపిల్లలు మృత్యువాత పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీస్తుందన్నారు. సాగులో ఉన్న భూములకు నీరు అందించాల్సింది పోయి, సాగులో లేని బీడు భూములకు నీటిని మళ్లించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చెరువు నీరు మత్స్యకారుల ఉపాదికి ప్రాణాదారం అని, పంటలకు ఉపయోగించాల్సిన నీటిని బీడు భూములకు మళ్లించి వృథా చేయడం అన్యాయమని తక్షణమే అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

## 'ఐరిస్ ఫ్లోరేట్' స్కూల్ వార్షికోత్సవం




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ఐరిస్ ఫ్లోరేట్ సాకల్య స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ మురళీకృష్ణ, ఎంఇఒ రాజప్రబాకర్‌రెడ్డి, కౌన్సిలర్ దీప్తి నాగరాజు హాజరైనారు. పాఠశాల డైరెక్టర్ బాలనాగరాజు ఆధ్యక్షతన ముఖ్య అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు వారి అద్భుత ప్రదర్శనలతో చూపరులను ఆకట్టుకున్నారు. శివాజీ మహారాజ్ ప్రదర్శన,మహానటి,ఆపరేషన్ సింధూర్ ప్రదర్శనలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. డైరెక్టర్ బాలనాగరాజు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడానికే ఈ వేడుకలని, విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనలు చేశారని కొనియాడారు. ఈ ప్రోగ్రాంను విజయవంతం చేసిన విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రెస్మా పట్టణ అధ్యక్షుడు నరేష్‌కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గజ ఈతగాళ్లతో మృతదేహం కోసం గాలింపు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** దశదిన కర్మలో భాగంగా స్నానం చేస్తున్న క్రమంలో కాలువలో జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొంపల్లి జహంగీర్ (32) అనే వ్యక్తి తన సమీప కుటుంబ సభ్యుల దశదిన కర్మలో భాగంగా స్థానికంగా ఉన్న మల్లన్న సాగర్ కాలువలోకి స్నానం కోసం వెల్లి దురదృష్టవశాత్తు కాలు జారి కాలువలో పడిపోయాడు. అతనిని రక్షించేందుకు గ్రామస్థులు ప్రయత్నించినప్పటికి నీటి ప్రవాహం వేగంగా ఉండటంతో అతని ఆచూకీ లభించలేదు. బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఆదివారం గజ ఈత గాళ్లతో మృత దేహం కోసం రాత్రి వరకు గాలింపు కొనసాగించారు.

## అక్రమ మట్టి తరలింపుపై ఉక్కు పాదం

### మట్టి తరలిస్తున్న వాహనాల సీజ్

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** అక్రమంగా మట్టి తరలిస్తున్న టాక్టర్లను జేసిబి ని సీజ్ చేసినట్లు కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే కొండాపూర్ మండల పరిధిలోని గారకుర్తి గ్రామంలోని వాగులో నుండి సదాశివపేట మండలం గొల్లగూడెం గ్రామానికి జేసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న విషయాన్ని కొండాపూర్ రెవెన్యూ అధికారులు చేసిన పిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి మట్టిని తరలిస్తున్న ఒక్క జెసిబి, 5 ట్రాక్టర్లను సీజ్ చేసి కొండాపూర్ పోలీసు స్టేషన్ కి తరలించినట్లు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.